బొంరాస్‌పేట మండలంలోని బోట్లవాని తండా (ఫైల్)

గిరిజనులంతా..

పట్నంవైపే

కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కే గిరిజనుల సంపూర్ణ మద్దతు

- తండాల స్వరూపాన్ని మార్చారంటూ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి జై కొడుతున్న గిరిపుత్రులు
- ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్న తండాల ప్రజలు
- పండ్లుగా ఉన్న తాగునీటి కష్టాలను తీర్చి ప్రతి ఇంటికీ శుద్ధి చేసిన మిషన్ భగీరథ నీరు సరఫరా
- నియోజకవర్గంలో గ్రామ పంచాయతీలుగా 46 తండాలు ● రూ.62 కోట్లతో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం
- అన్ని తండాల్లోనూ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, పల్లెప్రకృతివనాలు, వైకుంఠధామాల ఏర్పాటు

వికారాబాద్, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ): గిరిజనుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నది. గత ఉమ్మడి ప్రభుత్వాల హయాంలో అడవిబిడ్డలు పూర్తి నిర్లక్ష్యానికి గురయ్యారు. తెలంగాణ ఏర్పాటై కేసీఆర్ సీఎం కాగానే వారి అభ్యున్నతికి ఎంతో పాటుపడుతున్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంతోపాటు.. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి స్వపరిపాలనను వారికే అప్పగించారు. అంతేకాకుండా ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న గిరిజనుల ప్రధాన డిమాండ్ అయిన పోడు భూములకు పట్టాలిచ్చి సీఎం కేసీఆర్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లోనూ మరింతమందికి అవకాశాలు దక్కేలా గతంలో ఉన్న ఆరుశాతం రిజర్వేషన్‌ను 10 శాతానికి పెంచి గిరిజనులకు లబ్ధి చేకూరేలా చేశారు. తండాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులను కేటాయించి వాటి రూపురేఖలను పూర్తిగా మార్చివేశారు. దీంతో గిరిజనులు సీఎం కేసీఆర్‌కు జై కొడుతున్నారు. ముఖ్యంగా కొడంగల్ నియోజకవర్గంలోని గిరిజనులు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు చేస్తున్న గిరిజనుల మాత్రం కేవలం ఐదేండ్ల కాలంలోనే తండాల స్వరూపాన్ని పూర్తిగా మార్చిన పట్నం నరేందర్‌రెడ్డివైపు నిలుస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఏ తండా కెళ్లినా ప్రజలు నృత్యాలతో ఘన స్వాగతం పలుకుతూ ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్నారు. అంతేకాకుండా మా తండాలు, మా జీవితాలను బాగు చేసిన నరేందర్‌రెడ్డినే రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుంటామంటూ స్పష్టం చేస్తున్నారు. నియోజకవర్గంలో మొత్తం 165 తండాలుం డగా..బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకే స్వపరిపాలనను అందించడంతోపాటు అభివృద్ధి వికేంద్రీకరణకుగాను 46 తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. వాటికి అధిక మొత్తంలో నిధులను మంజూరు చేయడంతో రూపురేఖలు పూర్తిగా మారాయి. నియోజకవర్గంలోని ఏ తండాకెళ్లి గిరిజనులను పలకరించినా బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మా తండాలకు మంచిరోజులొచ్చాయని..అందుకే రానున్న ఎన్నికల్లో నరేందర్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తామని చెబుతున్నారు. అంతేకాకుండా గిరిజనుల ఆత్మగౌరవాన్ని మరింత పెంపొందించేందుకు కొడంగల్‌లో రూ.1.50 కోట్లతో గిరిజన భవనను ప్రభుత్వం నిర్మించింది.

రూ.62 కోట్లతో తండాల్లో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం

గత ఉమ్మడి ప్రభుత్వాల పాలనలో..రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తండాలకు రోడ్డు సౌకర్యం కూడా లేదు. వానకాలం వచ్చిందంటే తండాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయేవి. ఎన్నిసార్లు సౌకర్యాలు కల్పించాలని విన్నవించినా ఫలితం శూన్యం. అయితే కొడంగల్ ఎమ్మెల్యేగా నరేందర్‌రెడ్డి గెలిచిన తర్వాతే ప్రతి గిరిజన తండాకూ రోడ్డు సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నారు. తండాల్లో రోడ్లను నిర్మించడమే కాకుండా మండల కేంద్రాల నుంచి కూడా తండాలకు లింకు రోడ్లను ఏర్పాటు చేశారు. మండల కేంద్రాల నుంచి తండాలకు, తండాల్లో సీసీ రోడ్ల కు సంబంధించి నియోజకవర్గంలో రూ.62 కోట్ల వరకు ఎమ్మెల్యే వెచ్చించారు. అంతేకాకుండా రూ.కోట్ల నిధులను ఖర్చు చేసి తండాల్లో బ్రిడ్జిలను కూడా ఏర్పాటు చేశారు.

గ్రామ పంచాయతీలుగా తండాలు..

గిరిజనుల దశాబ్దాల కలను బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చింది. పరిపాలన సంస్కరణల్లో భాగంగా నియోజకవర్గంలోని 165 తండాల్లో 46 తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. గత ఉమ్మడి ప్రభుత్వాల పాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తండాల్లో ప్రస్తుతం అభివృద్ధి పరుగులు పెడుతున్నది. పరిపాలనాసౌలభ్యం కోసం 500 పైబలుకు జనాభా ఉన్న తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు పరిపాలనను సీఎం కేసీఆర్ అందించారు. ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సర్పంచ్‌లు, పాలక వర్గాల సభ్యులు సద్వినియోగం చేసుకుంటూ తండాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారు. కేవలం రెండేండ్లల్లోనే వాటి రూపురేఖలు మారిపోవడం హర్షించదగ్గ విషయం. తండాలు ప్రగతిపథంలో ముందుకు దూసుకెళ్లేందుకు ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డి ఉన్నప్పుడు నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడిందని.. పట్నం నరేందర్‌రెడ్డి గెలిచిన తర్వాతే ప్రగతిపథంలో ముందుకు సాగుతున్నదని పలువురు గిరిజనులు పేర్కొంటున్నారు. అన్ని గ్రామాల్లో నూ వైకుంఠధామాలు, పల్లెప్రకృతివనాలు, డంపింగ్ యార్డులను నిర్మించారు.

తండాల దాహం తీర్చిన మిషన్ భగీరథ..

గుక్కెడు నీటి కోసం నియోజకవర్గంలోని గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వేసవికాలం వచ్చిందంటే చిన్నాపెద్దా అనే తేడాలేకుండా రేకుల్లో బిందెలు పట్టుకుని కిలోమీటర్ల దూరంలో ఉన్న వ్యవసాయ బోరుబావులు, చెలిమల వద్దకు నడుచుకుంటూ వెళ్లి నీటిని తెచ్చుకునేవారు. నీటి కష్టాలతో వారం రోజులకోసారి స్నానం చేసేవారు. గత ఉమ్మడి ప్రభుత్వాల పాలకులు గిరిజనుల తాగునీటి సమస్య పరిష్కారానికి ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోలేదు. తమ బాధలను అధికారులకు చెప్పుకుంటే వారు వారానికొకసారి ట్యాంకర్ నీటిని కూడా అందించేవారు కానని గిరిపుత్రులు పేర్కొంటున్నారు. కానీ.. తెలంగాణ ఏర్పాటై కేసీఆర్ సీఎం అయిన తర్వాత ఆయన ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన మిషన్ భగీరథ పథకంతో తండావాసుల దాహం తీరింది. ఇంటింటికీ నల్లాల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందుతున్నది. గతంలోని కన్నీటి కష్టాలను తీర్చిన కేసీఆర్‌ఎన్ ప్రభుత్వానికే కొడంగల్ తండాల ప్రజలు జై కొడుతున్నారు.

మిషన్ భగీరథ నీటిని పట్టుకుంటున్న గిరిజన మహిళ

వెట్టుపల్లితండాలోని ప్రభుత్వ పాఠశాల

వంతెన నిర్మాణంతో రెండు తండాలకు రాకపోకలు

కొడంగల్ మండలంలోని పాచమ్మతండా, మైసమ్మతండా రెండు కలిసి కొత్తగా పోచమ్మతండా గ్రామ పంచాయతీగా ఏర్పాటైన తర్వాతే మా తండా అభివృద్ధి చెందింది. రెండు తండాల మధ్య రోడ్డులో వాగు అడ్డుగా ఉంటుంది. వానకాలంలో నీరు పెద్దగా పారినప్పుడు రాకపోకలు నిలిచిపోతాయి. ఎక్కడి వారు అక్కడ ఉండాల్సిందే. కొన్నేండ్లుగా రెండు తండాల మధ్య రోడ్డులో వంతెన నిర్మించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు పలుసార్లు వినతిపత్రాలిచ్చినా ఫలితంలేదు. కానీ ..సీఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2018 ఎన్నికలకు ముందు కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి మా తండాకు బ్రిడ్జితోపాటు బీటీ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చినట్లుగానే రూ.50 లక్షలు మంజూరు చేసి వాగుపై వంతెనను నిర్మించారు. అదేవిధంగా కొడంగల్ పట్టణం హైవేరోడ్డు నుంచి పోచమ్మ తండా వరకు బీటీ రోడ్డు మంజూరు చేసి రోడ్డు వేయించారు. అప్పుడు మళ్లీ మైసమ్మతండాలో బ్రిడ్జి నిర్మాణంతో తండా వరకు రూ.కోటీ50 లక్షలతో బీటీ రోడ్డు మంజూరు చేయించారు. మా గిరిజనుల గోడును వినిపించుకున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్‌దే. రెండు తండాలవాసుల ఇబ్బందులను పరిష్కరించిన ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డికే మా మద్దతు.

- గోపాల్‌నాయక్, మైసమ్మతండా, కొడంగల్

సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటా..

గత ఉమ్మడి ప్రభుత్వాల పాలనలో తాగేందుకు నీటి కోసం తండా నుంచి దూరంగా ఉండే వ్యవసాయ బోరుబావులు, చెలిమల వద్దకు వెళ్లాల్సి వచ్చేది. రాత్రి, ఉదయం అని చూడకుండా ఎప్పుడు కరెంటు ఉంటే అప్పుడు వెళ్లి నీటిని తెచ్చుకునేది. పండుగలు, శుభకార్యాల సమయంలో ఎడ్లబండ్లు కట్టుకొని పొలాలకు వెళ్లి తెచ్చుకునేది. ఇంటికి బంధువులు వస్తే వారు వెళ్లే వరకు తిప్పాల్సే. కానీ.. సీఎం కేసీఆర్ సార్ వచ్చిన తర్వాత నీటి ఇబ్బందులు తప్పాయి. మిషన్‌భగీరథ పథకంతో ఇంటి ముందుకే శుద్ధి చేసిన తాగునీరు వస్తున్నది. రోజు విడిచి రోజు సరిపడా నీరు వస్తున్నది. తండాలో పెద్ద ట్యాంకును నిర్మించడంతో ఎప్పుడూ నీళ్లు ఫుల్‌గా ఉంటున్నాయి. ఎప్పుడు బంధువులు వచ్చినా నీటి చింతలేదు. ఇలాంటి ప్రభు త్వమే ప్రజలకు కావాలి. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడినే ఎన్నికల్లో గెలిపించాలి. సీఎం కేసీఆర్ ప్రజల మనిషి.. ఆయన ఉంటేనే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. అందరికీ న్యాయం జరుగుతుంది. కేసీఆర్ సార్‌కు రుణపడి ఉంటా.

- కమ్లీబాయి, పలుగురాళ్ల తండా, కొడంగల్

తండాలకు బీటీ రోడ్లు.. మా కల నెరవేరింది

గత ఉమ్మడి ప్రభుత్వాల పాలనలో గిరిజనులను ఎవరూ పట్టించుకోదు. ఎలాంటి వసతులే కుండానే జీవించాం. పెద్ద కష్టం వచ్చిందంటే అంతే సంగతులు. అనారోగ్యమైతే చాలా దూరంలో ఉన్న దవాఖానలకు ఎడ్లబండ్లపై వెళ్లాల్సి వచ్చేది. తెలంగాణ ఏర్పడి కేసీఆర్ సీఎం అయిన తర్వాతే మా తండాలకు మంచి రోజులొచ్చాయి. రోడ్లతోపాటు మౌలిక వసతులు కూడా మెరుగుపడ్డాయి. ఇప్పుడు పక్కనున్న తండాలతోపాటు ఇతర ప్రాంతాలకు కూడా ఎలాంటి ఇబ్బందులేకుండా వెళ్లి వస్తున్నాం. ఏమైనా సీఎం కేసీఆర్ ప్రభుత్వం చాలా బాగున్నది. మా గిరిజనులకు అన్ని వసతులు కల్పిస్తున్నది. ఇటువంటి నాయకులు ఉంటేనే మా లాంటి తండావాసులు బాగుపడతారు.

- హన్మ్యానాయక్, బోనమ్మతండా, కొడంగల్

బోట్లవాని తండాలో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంకు



చార్మినార్ వద్ద బతుకమ్మ ఆడిన హిందూముస్లిం మహిళలు

తీరొక్క పూల సంబురం..

- నేడే సద్దుల బతుకమ్మ
- ప్రత్యేక ఆకర్షణగా ట్యాంక్‌బండ్ పరిసరాలు

సిటీబ్యూరో, అక్టోబర్ 21(నమస్తే తెలంగాణ): తెలంగాణ సంస్కృతికి నిదర్శనమైన సద్దుల బతుకమ్మ వేడుకలు హైదరాబాద్ వేదికపై ఆదివారం అంగరంగ వైభవంగా జరుగనున్నా యి. ప్రధానంగా ట్యాంక్‌బండ్ కేంద్రంగా బతుకమ్మ సంబురాలు ఇంద్రధనుస్సు వర్ణాలలో అత్యంత మనోహరంగా జరుగనున్నాయి. 'శ్రీలక్ష్మీ మహిమలూ.. గౌరమ్మ చిత్రమై తోచునమ్మా.... ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఉయ్యాల ఉయ్యాలో' లాంటి పాటలతో నగరం హోరెత్తనున్నది. విభిన్న రకాల పాటలతో బతుకమ్మల చుట్టూ మహిళలు చప్పట్లతో కోలాటమేస్తూ బతుకమ్మల చుట్టూరా తిరుగుతూ ఆడి పాడుతారు. మరికొంత మంది మహిళలు కోలాటం, ఉయ్యాలాగుతూ సందడి చేస్తారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ బతుకమ్మ సంబురాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. నగరమంతా పూలు పరుచుకున్నాయా..! అన్నట్టు దర్శనమివ్వనున్నాయి నేడు నగర వీధులు. బతుకమ్మలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం నుంచి రాత్రి 11 గంటల వరకు ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలన్నీ బతుకమ్మకు వేదికలుగా మారునున్నాయి. నగరంలో ఎక్కడికక్కడ బతుకమ్మ ఆడుకునేందుకు అధికారులు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశారు. డీజేలు, లైవ్ మ్యూజిక్‌లతో బతుకమ్మ కేంద్రాలు సందడి తలపించనున్నాయి.

దాండియా ఆటలు ఆడి..

హోరెత్తిన యువత నృత్యజోరు

నగరంలో శనివారం మహా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నగరంలోని కంట్రీ క్లబ్, గేటెడ్ కాలనీల్లో అమ్మవారి వేదిక చుట్టు మహిళలు, చిన్నారులు, యువతులు దాండియా ఆడి అలరించారు. గార్బా డ్యాన్స్‌లతో పాటు కోలాటం, లైవ్ మ్యూజిక్, సింగింగ్ పర్ఫామెన్స్‌లతో సందడి చేశారు. అందులో భాగంగా సంప్రదాయ వంటకాలు తయారు చేసుకుని అందరు కలిసి భోజనాలు చేస్తూ సంతోషంగా గడిపారు.

- సిటీబ్యూరో, అక్టోబర్ 21(నమస్తే తెలంగాణ)

అల్లరి ALLARI

చెప్పుకోండి

1. బతుకమ్మ నైవేద్యాలను ఏమని పిలుస్తారు?
2. బతుకమ్మ ఎన్ని రోజుల పండుగ?
3. బతుకమ్మలో ప్రధానంగా వాడే తెలంగాణ రాష్ట్ర పుష్పం ఏది?

బతుకమ్మ

కథ

పూర్వకాలంలో ధర్మాంగుడు అనే రాజు ఉండేవాడు. ఆయన భార్య సత్యవతి. ఈ దంపతులకు వంద మంది సంతానం. తమరాజ్యంపైకి శత్రురాజు దండెత్తి వచ్చినప్పుడు.. ధర్మాంగుని వంద మంది సంతానం యుద్ధానికి వెళ్తారు. అయితే, ఆ యుద్ధంలో అందరూ మరణిస్తారు. వందమందీ ఒకేసారి చనిపోవడంతో ధర్మాంగుడు – సత్యవతి తీవ్రంగా బాధపడతారు. తమ దగ్గర ఉన్న డబ్బు, నగలు, ధాన్యం.. ఇతర ఆస్తిపాస్తులన్నిటినీ నిరుపేదలకు దానం చేసేస్తారు. మోక్షం కోసం తపస్సు చేసుకోవడానికి ఇద్దరూ అడవి బాటపడతారు. నిత్యం భగవంతుణ్ని ప్రార్థిస్తూ.. సాధారణ జీవితాన్ని గడుపుతుంటారు. వీరి భక్తికి లక్ష్మీదేవి కరుణిస్తుంది. వారి ముందు ప్రత్యక్షమై.. ''మీ దగ్గర ఉన్నదంతా దానం చేసేశారు. ఏమీ ఆశించకుండా సాధారణ జీవితం గడుపుతున్నారు. ఏదైనా వరం కోరుకోండి?'' అని అడుగుతుంది. అప్పుడు ఆ దంపతులు.. ''మేము సంతానం లేకుండా ఇక్కడికి వచ్చాం. నువ్వు మా కడుపున పుడితే ధన్యులమైపోతాం!'' అంటారు. దీంతో వారి కోరిక నెరవేర్చేందుకు.. లక్ష్మీదేవి వారి కూతురుగా జన్మిస్తుంది. ఆమెను చూడటానికి ఆ అడవిలో ఉండే మునులు, సాధువులు అందరూ వస్తారు. ఆ చిన్నారిని చూసి.. 'బతుకమ్మ' అని పేరు పెడతారు. 'బతుకమ్మ'గా పెరిగి పెద్దదవుతుంది లక్ష్మీదేవి. పెళ్లీడుకు వచ్చిన లక్ష్మీదేవిని.. శ్రీ మహావిష్ణువే చిత్రాంగుడు అనే రాజు రూపంలో వచ్చి పెళ్లి చేసుకుంటాడు. ఆమె అత్తవారింటికి వెళ్తుంటే.. తోటివాళ్లు ఎంతో దుఃఖిస్తారు. అప్పుడామె.. ''పువ్వులను పర్వతంలా పేర్చి, నన్ను తలుచుకుంటూ పూజ చేయండి. అప్పుడు మీ ఇంట సకల సౌభాగ్యాలు, సంతోషం, సిరి సంపదలు కలుగుతాయి'' అని దీవిస్తుంది.

పదప్రశ్న

కింద ఇచ్చిన పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

స – డ్డు – ల –
బ – తు – క – మ్మ

ఉదాహరణ : కల

ఐస్ చేయండి

పైన ఉన్న పువ్వులను.. కింద ఉన్నవాటి పేర్లతో జత చేయండి.

జవాబులు : 1. సద్దుల, 2. తొమ్మిది, 3. తంగేడు పువ్వు

చెప్పుకోండి : 1. బతుకమ్మ, 2. తొమ్మిది, 3. తంగేడు పువ్వు

పూరించండి : sun flower, rose, lotus, marigold

పిటిర్ ప్యాండ్స్

బి. ఉమారాణి
ముత్యాల

పూరించండి

బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.

మంచిమాట

ప్రకృతి మనిషికి ఇచ్చిన వరం.. పువ్వులు. సృష్టిలోని కొన్నిరకాల పూలు.. మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. మరికొన్ని.. ఔషధ గుణాలతో ఆరోగ్యాన్ని పెంచుతాయి.

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా :
zindagi@ntnews.com